ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

## ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

2లో..

సంపుటి: 1 | సంచిక: 347 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 23 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# ఇస్రో మరో ఘనత.. పుష్పక్ ఆర్‌ఎల్వీ ప్రయోగం సక్సెస్



చిత్రదుర్గ, మార్చి 22 (ప్రభాత ఉదయం): అతి తక్కువ ఖర్చుతో విజయవంతమైన ప్రయోగాలకు నిలయంగా మారిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో ఘనత సాధించింది. పుష్పక్ రీయూజబుల్ ల్యాండింగ్ వెహికల్ (ఆర్‌ఎల్వీ) ఎల్‌ఈఎక్స్ 02 ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ లో శుక్రవారం ఈ ప్రయోగం జరిగింది. భారత అంతరిక్ష సంస్థ నిర్వహించిన ప్రయోగాల పరంపరలో ఆర్‌ఎల్వీ ఎల్ ఈఎక్స్ 02 ల్యాండింగ్ ప్రయోగం రెండోది. మార్చి 22వ తేదీన శుక్రవారం ఉదయం 7.10 గంటలకు ఈ ప్రయోగం నిర్వహించినట్టు ఇస్రో అధికారికంగా వెల్లడించింది. “ఆర్‌ఎల్వీ-ఎల్‌ఈఎక్స్-02 ప్రయోగం: రెక్కలున్న పుష్పక్ (ఆర్‌ఎల్వీ-టీడీ) అనే వాహకనౌక రన్ వేపై కచ్చితత్వంతో ల్యాండ్ అయింది’ అని ఇస్రో తన అధికారిక ‘ఎక్స్’ (ట్విట్టర్) హ్యాండిల్ లో పోస్ట్ చేసింది. గత ఏడాది పూర్తయిన ఆర్‌ఎల్వీ-ఎల్ ఈఎక్స్-01 మిషన్ తర్వాత ఆర్ ఎల్వీ-ఎల్ ఈఎక్స్-02 చినూక్ హెలికాప్టర్ నుంచి తనకు తానుగా ల్యాండిగ్ అయ్యిందని ఇస్రో పేర్కొంది. మరింత క్లిష్టమైన అప్రోచ్‌లను చేపట్టడం, క్రాస్ రేంజ్, డౌన్ రేంజ్ రెండింటినీ సరిదిద్దడం, పూర్తి అటానమస్ మోడ్ లో రన్వేపై ల్యాండ్ అయ్యేలా ఆర్‌ఎల్వీని రూపొందించారు. పుష్పక్ ను భారత వైమానిక దళం చినూక్ హెలికాప్టర్ ద్వారా 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లింది. అక్కడి నుంచి విడుదల చేసింది. అది భూమిపైకి వేగంగా వచ్చి రన్ వై విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. తనను తాను నియంత్రించుకునేందుకు ప్యారాచూట్ ను ఓపెన్ చేసుకుంది. గేర్ బ్రేకులు, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టం సాయంతో ఆగిపోయింది. అంతరిక్షం నుంచి తిరిగి వస్తున్న ఆర్ ఎల్ వీ అప్రోచ్, హైస్పీడ్ ల్యాండింగ్ పరిస్థితులను ఈ మిషన్ విజయవంతంగా అనుకరించిందని ఇస్రో తెలిపింది. దీనిపై ఇస్రో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్సీ) డైరెక్టర్ డాక్టర్ ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్ మాట్లాడుతూ.. ఈ మరో విజయం ద్వారా ఇస్రో టెర్మినల్ దశ వ్యూహరచన, ల్యాండింగ్, శక్తి నిర్వహణను పూర్తి అటానమస్ మోడ్ లో ప్రావీణ్యం సాధించగలదని తేలిందని, ఇది భవిష్యత్ ఆర్బిటల్ రీ-ఎంట్రీ మిషన్ల దిశగా కీలకమైన దశ అని అన్నారు.



## మరో ఇద్దరు బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఖరారు



నాగర్ కర్నూల్ బరిలో ఆర్ఎస్పీ
మెదక్ నుంచి పోటీ చేయనున్న ఎమ్మెల్సీ పి. వెంకట్రామిరెడ్డి





హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు కావటంతో అభ్యర్థుల ఎంపికలో స్పీడు పెంచింది బీఆర్ఎస్ పార్టీ. రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా ఇప్పటి వరకు 11 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తాజాగా మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ఫైనల్ చేస్తూ అధికారిక ప్రకటన చేసింది. ఇందులో కీలకమైన మెదక్ స్థానంతో పాటు నాగర్ కర్నూల్ స్థానానికి గెలుపు గుర్రాలను ఎంపిక చేశారు గులాబీ బాస్. బీఎస్పీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఊహించినట్లే నాగర్ కర్నూల్ నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక మెదక్ స్థానం నుంచి ఎవరూ ఊహించిన విధంగా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి. వెంకట్రామిరెడ్డి పేరును ఖరారు చేశారు కేసీఆర్. మెదక్ స్థానం నుంచి పార్టీ అధినేత కేసీఆర్ బరిలోకి దిగుతారని తొలుత ప్రచారం జరిగింది. మాజీ మంత్రి హరీష్ రావు పేరు కూడా తెరపైకి వచ్చింది. కానీ అనుహ్యంగా సిద్దిపేట మాజీ కలెక్టర్, బీఆర్ఎస్

..మిగతా 2లో

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు షాక్

### 7 రోజుల ఈడీ కస్టడీకి ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు



న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం): ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట దక్కలేదు. ఆయనను ఈడీ కస్టడీకి ఇస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు కేజ్రీవాల్‌కు 7 రోజుల ఈడీ కస్టడీ విధిస్తున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తెలిపింది. ఈ నెల 28 వ తేదీ వరకు కేజ్రీవాల్‌కు ఈడీ కస్టడీ విధించింది. అయితే ఈడీ రిమాండ్‌ను తిరస్కరించాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఈ క్రమలోనే కేజ్రీవాల్ ఈడీ కస్టడీపై రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు సాయంత్రమే ముగియగా.. కొద్దిసేపు తీర్పును రిజర్వ్‌లో ఉంచిన కోర్టు ఎట్టకేలకు కస్టడీ ఇస్తున్నట్లు తెలిపింది. గురువారం సాయంత్రం ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఈడీ బృందం.. రెండు, రెండున్నర గంటల పాటు ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించి ఎట్టకేలకు అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే గురువారం రాత్రి

..మిగతా 2లో

## ప్రధాని నరేంద్రమోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం

### ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పో ప్రధానం



భూటాన్, మార్చి 22 (ప్రభాత ఉదయం): ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పాటు భారత సరిహద్దు దేశం భూటాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ఇదిలా ఉంటే భూటాన్ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రధాని నరేంద్రమోడీకి అందించింది. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం “ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పో” అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ స్వయంగా ప్రధాని మోడీకి ప్రధానం చేశారు. భూటాన్ అత్యున్నత గౌరవాన్ని పొందిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ రోజు నా జీవితంలో చాలా పెద్ద రోజు, నాకు భూటాన్ అత్యున్న పౌర గౌరవం లభించింది. ప్రతీ అవార్డు ప్రత్యేకమైంది, కానీ మీరు అవార్డు వేరే దేశం నుంచి అందుకున్నప్పుడు, రెండు దేశాలు కూడా సరైన మార్గంలో వెళ్తున్నాయని చూపిస్తుంది. ప్రతీ భారతీయుడి తరుపున ఈ అవార్డును నేను తీసుకుంటున్నాను” అని అన్నారు. భూటాన్ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నేతగా ప్రధాని నరేంద్రమోడీ చరిత్ర సృష్టించారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న మోడీకి ఇది మూడో అత్యున్నత విదేశీ పురస్కారం. అంతకుముందు ఈ అవార్డును కేవలం నలుగురికి మాత్రమే భూటాన్ ఇచ్చింది. 2008లో రాయల్ క్వీన్ అమ్మమ్మ ఆషి కేసాంగ్ చోడెన్ వాంగ్‌చుక్‌కి, 2008లో హిస్ హోలీనెస్ జె త్రిజుర్ టెన్జిన్ డెండప్ (భూటాన్‌కు చెందిన 68వ జే ఖెన్పో)కి,

..మిగతా 2లో

## టీఎస్ ఐసెట్, ఈఏపీసెట్ షెడ్యూల్‌లో మార్పు

హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పలు ప్రవేశ పరీక్షల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. టీఎస్ ఈఏపీ సెట్‌తో పాటు ఐసెట్ పరీక్షలను రీషెడ్యూల్ చేస్తూ తెలంగాణ ఉన్నత విద్యామండలి శుక్రవారం నిర్ణయం తీసుకుంది.

ఈ మేరకు కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.

**మారిన షెడ్యూల్ ఇలా..**

గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మే 9 నుంచి 12 వరకు జరగాల్సిన ఈఏపీసెట్ మే 7 నుంచి 11వరకు రీ షెడ్యూల్.

మే 7, 8 తేదీల్లో అగ్రికల్చరల్, ఫార్మసీ పరీక్షలు.

మే 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు.

జూన్ 4, 5న జరగాల్సిన ఐసెట్ జూన్ 5, 6 తేదీలకు మార్పు.

TS ICET



## హైదరాబాద్ శివారులో రూ. 9 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

2

## కాంగ్రెస్‌లో చేరనున్న నగర మేయర్ విజయలక్ష్మి?



హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం): గ్రేటర్ హైదరాబాద్‌లో గులాబీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది.జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. ఇటీవల జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో కాంగ్రెస్ ఇంచార్జి మున్షీ, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి సమావేశమయ్యారు. దీంతో గ్రేటర్ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు పార్టీ మారతారనే చర్చ జరుగుతుంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం అందుతోంది. అయితే మేయర్ హస్తం గూటికి చేరుతారనే దానిపై ఇంకా క్లారిటీ రావాల్సింది. కాగా.. మేయర్ విజయలక్ష్మి ప్రస్తుతం బీఆర్ ఎస్ లో ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. వీరిలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కోట ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మి రెడ్డి ఉన్నారు. దీంతో వీరంతా కాంగ్రెస్‌లో చేరబోతున్నారని

..మిగతా 2లో

# ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

## బెయిల్ విషయంలో కీలక వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తన అరెస్టును సవాల్ చేస్తూ ఆమె తరుపు లాయర్ దాఖలు చేసిన పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోవడానికి సుప్రీంకోర్టు ఒప్పుకోలేదు. అలాగే ఆమెకు బెయిల్ ఇవ్వడానికి కూడా నిరాకరించింది. ఈ కోర్టు అనుసరిస్తున్న ప్రోటోకాల్ ను దాటవేయలేమని, ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం కవితకు సూచించింది. అలాగే మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనలను సవాలు చేస్తూ కవిత దాఖలు చేసిన ఇతర అంశాలను కోర్టు అంగీకరించింది. ఈడీకి నోటీసులు జారీ చేస్తూ, ఆరు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. కాగా.. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో మనీలాండరింగ్ కు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆమెను ఈ నెల 15వ తేదీన ఈడీ అరెస్టు చేసింది. ఆ రోజు మధ్యాహ్నం నుంచి ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఆమె నివాసంలో సోదాలు జరిపింది. మరుసటి రోజు ఆమెను ప్రత్యేక పిఎంఎల్ఏ కోర్టులో హాజరుపరచగా, మార్చి 23 వరకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కస్టడీ విధించింది. అయితే దానిని సవాల్ చేస్తూ ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇదిలా ఉండగా.. ఇదే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను కూడా ఈడీ గురువారం రాత్రి అరెస్ట్ చేసింది. తరువాత సీబీఐ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లింది. అయితే ఈడీ బలవంతపు చర్యల నుంచి ఆప్ జాతీయ కన్వీనర్ కు రక్షణ కల్పించడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించిన కొన్ని గంటల్లోనే సీఎం అరెస్ట్ అయ్యారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. బీజేపీపై విమర్శలు చేశారు. దేశంలోని విపక్ష పార్టీలు కూడా కేజ్రీవాల్ అరెస్టును ఖండించాయి.

## దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోంది

### కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ అరెస్టులు అప్రజాస్వామికం
### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైర్



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దేశంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో వారం క్రితం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేసింది. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.. ఆ తర్వాత మనీలాండరింగ్ కేసులో నోటీసులు జారీ అరెస్టు చేశారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కవితకు ఏడు రోజల కస్టడీ విధించగా.. ప్రస్తుతం ఆమె ఈడీ కస్టడీలో విచారణను ఎదుర్కొంటుంది. ఇంతలోనే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా కూడా ఇదే కేసులో అరెస్టయ్యారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్ర ఉందంటూ ఈడీ అధికారులు ఆయన్ను గురువారం (మార్చి 21) అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. కవిత అరెస్టుపై సీఎం కేసీఆర్ నిన్నటి వరకు స్పందిచలేదు. కవిత తప్పు చేసింది కాబట్టే కేసీఆర్ స్పందించటం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కవితతో పాటు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుపై కేసీఆర్ తొలిసారి స్పందించారు. ప్రతిపక్షాలను ఎదుర్కోలేక.. బీజేపీ ప్రభుత్వం ఆడుతోన్న నాటమని అన్నారు. బీజేపీ చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలు పెట్టులా మారాయని మండిపడ్డారు. కేజ్రీవాల్ అరెస్ట్ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని అన్నారు. 'ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గారి అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో కేంద్రంలోని అధికార బీజేపీ వ్యవహరిస్తుందన్నది ఇటీవల జరిగిన జారండ్ ముఖమంత్రి హేమంత్ సోరెన్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇందుకోసం ఈడీ, సీబీఐ, ఐటీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పావులుగా వాడుకుంటుంది. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న బీజేపీ ప్రభుత్వ చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపిత అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు షాక్



**మొదటి పేజీ తరువాయి...**

ఆయనను భారీ బందోబస్తు మధ్య ఈడీ కార్యాలయానికి తరలించిన అధికారులు.. శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించగా.. ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. ఇరువర్గాల లాయర్లు సుధీర్ఘంగా వాదనలు వినిపించారు. కేసు విచారణలో భాగంగా కేజ్రీవాల్‌ను 10 రోజుల కస్టడీకి ఈడీ కోరగా.. కోర్టు 7 రోజులకు మాత్రమే అనుమతించింది. కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం అని వాదించిన అభిషేక్ మను సింఘ్వీ అరెస్ట్ అవసరం ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. అప్రూవర్‌గా మారి సాక్ష్యం చెప్పిన వ్యక్తికి క్రెడిబిలిటీ లేదని పేర్కొన్న కేజ్రీవాల్ తరఫు న్యాయవాది.. సాక్షాలన్నీ ఉండగా.. మళ్లీ కేజ్రీవాల్‌ను కస్టడీకి ఇవ్వడం ఎందుకు అని ప్రశ్నించింది. ఈ కేసులో కేజ్రీవాల్ అరెస్టు అవసరం లేదని.. అధికారాన్ని ఈడీ దుర్వినియోగం చేస్తుందని వాదించారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా లిక్కర్ కేసులో ప్రత్యక్ష సాక్ష్యాధారాలు ఏమీ లేవని.. ఎలాంటి మెటీరియల్ ఆధారాలు లేకుండానే.. కేజ్రీవాల్‌ను ఈడీ అక్రమంగా, ఏకపక్షంగా అరెస్టు చేసిందని అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ఇక శుక్రవారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరు పరిచేందుకు ఈడీ అధికారులు తీసుకెళ్తుండగా మీడియా అడిగిన ప్రశ్నకు కేజ్రీవాల్ స్పందించారు. తన జీవితం దేశం కోసం అంకితమని.. జైలు లోపల ఉన్నా.. బయట ఉన్నా దేశ సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచిన ఈడీ.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ కింగ్ పిన్ అని ప్రధాన కుట్రదారు అని కోర్టుకు తెలిపింది. ఈ క్రమంలోనే 28 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టు ముందు ఉంచింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ పాత్రపై కోర్టుకు వివరించింది. కేజ్రీవాల్ పాత్రపై కవిత నుంచి వాంగ్మూలం తీసుకున్నామని తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ.100 కోట్ల స్కాం కాదని రూ. 600 కోట్ల కుంభకోణం అని ఈడీ పేర్కొంది. ఇందులో రూ.45 కోట్లు హవాలా ద్వారా చెన్నై నుంచి వయా ఢిల్లీ మీదుగా గోవాకు నాలుగు రూట్ల ద్వారా పంపించారని తెలిపింది. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలు సేకరించామని.. తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పింది. ఆప్, సౌత్ గ్రూప్ తరఫున విజయ్ నాయర్ మధ్యవర్తిగా ఉన్నారని పేర్కొంది.



## ప్రధాని నరేంద్రమోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం

**మొదటి పేజీ తరువాయి...**

2018లో హిస్ హోలీనెస్ జె ఖెన్పో ట్రుల్కు న్గావాంగ్ జిగ్మే చోడ్రా ఈ అవార్డు అందించారు. భూటాన్ కేంద్ర సన్యాసి సంస్థకు ప్రధాన మఠాధిపతి జే ఖెన్పో. అంతకు ముందు ఈ రోజు భూటాన్ పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని నరేంద్రమోడీకి ఆ దేశ ప్రధాని షేరింగ్ టోబ్గే ఘన స్వాగతం పలికారు. పారో నుంచి రాజధాని థింపు వరకు 45 కిలోమీటర్ల పొడవున ప్రజలు బారులుతీరి మోడీకి స్వాగతం పలికారు. ఇరు దేశాల మధ్య పెట్రోలియం ఉత్పత్తులు, ఆహారం, ఇంధన సహకారం, క్రీడలు మరియు యువత, ఔషధ ఉత్పత్తులలో సహకారం, అంతరిక్ష సహకారం వంటి ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి.

## ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం): ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తమ అకౌంట్లను ఆదాయపు పన్నుశాఖ ఫ్రీజ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌లను హైకోర్టు కొట్టివేసింది. కాగా లోక్ సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్లను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఐటీ చర్యలను ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ సవాల్ చేసింది. 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాల్లో వరుసగా మూడు సంవత్సరాలుగా ఐటీ అధికారులు తమపై ప్రారంభించిన టాక్స్ రీఅసెస్మెంట్ ప్రొసీడింగ్స్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్‌లు యశ్వంత్ వర్మ, పురుషేంద్ర కుమార్ కౌరవల్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కాంగ్రెస్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ఈ కేసులో టాక్స్ అథారిటీ ఎలాంటి చట్టబద్దమైన నిబంధనల్ని ఉల్లంఘించలేదని.. పార్టీ ఎగ్గొ ఆదాయం రూ. 520 కోట్ల కంటే ఎక్కువగా ఉందని కోర్టు పేర్కొంది. కాంగ్రెస్ రిట్ పిటిషన్లను కొట్టివేస్తున్నామని తెలిపింది. అయితే తొలుత ఈ పిటిషన్లపై మార్చి 20న హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసి నేడు తీర్పు వెల్లడించింది. ఇక ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అకౌంట్‌లో ఉన్న రూ. 105 కోట్లను ఐటీ శాఖ ఫ్రీజ్ చేసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పడం లేదు. కాగా అంతకుముందు ఐటీ శాఖ సీజ్ చేసిన రూ.105 కోట్లను రిలీజ్ చేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేవేసిన విషయం తెలిసిందే. 2018-19 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి రూ.102 కోట్ల బకాయి పన్నును రికవరీ చేయాలని ఐటీ శాఖ కాంగ్రెస్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే దీనిపై స్టే విధించాలని హస్తం పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ నోటీసుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ.. స్టే కోరుతూ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇక తమ ఖాతాలను ఫ్రీజ్ చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేతలు మండిపడుతున్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అబద్ధంగా మారిందని ఆరోపిన్నారు. ఎన్నికల్లో పోరాడకుంటా తమను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడుతున్నారు. ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాటి చర్యలు లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కానీ న్యాయస్థానంలోనూ కాంగ్రెస్‌కు నిరాశే ఎదురైంది.

## కాంగ్రెస్‌లో చేరనున్న నగర మేయర్ విజయలక్ష్మి?

**మొదటి పేజీ తరువాయి...**

సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ ఎమ్మెల్యేలు వాటిని ఖండించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలుస్తుండటం చర్చలకు దారి తీస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడంపై మాజీ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిని ఎవరైనా కలవాలనుకుంటే సమాచారం అందించి వెళ్లాలని స్పష్టం చేశారు. సీఎం, మంత్రులు ప్రజల్లో ఉన్నప్పుడే కలవాలని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ చెప్పగానే మేయర్ విజయలక్ష్మి సీఎంను కలవడం గమనార్హం.

## మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్సీ పి. వెంకట్రామిరెడ్డి పేరును ఖరారు చేశారు. 1996లో గ్రూప్-1 ఉద్యోగం సాధించిన వెంకట్రామి రెడ్డి 2007లో ఐఏఎస్ హోదా పొందారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాలకు కలెక్టర్ గాను పని చేసారు. 2021లో తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరి.. 2021లో జరిగే తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా కొనసాగతుండగా.. అనుహ్యంగా ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఇక సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి బీఎస్పీ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులై.. అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి పోయారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో పొత్తును ప్రకటించారు. అయితే పొత్తుకు అదిష్ఠానం ఒప్పుకోకపోటవంతో ఆ పార్టీకి రాజీనామా చేసి వారం క్రితమే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందరూ అనుకున్నట్లే ఆయనకు కేసీఆర్ నాగర్ కర్నూల్ ఎంపీ స్థానాన్ని కేటాయించారు.

ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రకటించిన ఎంపీ అభ్యర్థులు
పెద్దపల్లి(ఎస్సీ) - కొప్పుల ఈశ్వర్
మహబూబ్ నగర్ - మన్నె శ్రీనివాస్ రెడ్డి
మల్కాజ్ గిరి - రాగిడి లక్ష్మారెడ్డి
ఆదిలాబాద్ - ఆత్రం సక్కు
చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్
వరంగల్ (ఎస్సీ )-డాక్టర్ కడియం కావ్య
జహీరాబాద్ -గాలి అనిల్ కుమార్
నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్ధన్
కరీంనగర్ - బోయినిపల్లి వినోద్ కుమార్
ఖమ్మం -నామా నాగేశ్వరరావు
మహబూబాబాద్(ఎస్టీ)- మాలోత్ కవిత
నాగర్ కర్నూల్ (ఎస్సీ)- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
మెదక్ - పి. వెంకట్రామిరెడ్డి

## హైదరాబాద్ శివారులో రూ. 9 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్: నగర శివారులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఐడీఏ బొల్లారంలో భారీగా దాదాపు 9 కోట్ల రూపాయల విలువచేసే మాదక ద్రవ్యాలను శుక్రవారం డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సహకారంతో బొల్లారంలో డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. స్థానికంగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అధికారులు సోదాలు నిర్వహించారు. నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి.. రూ. 9 కోట్ల విలువైన 90 కిలోల మేపిడ్రిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. గత పదేళ్లుగా ఈ డ్రగ్స్‌ను తయారు చేసి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో వాటిని పెట్టి బయటకు తరలిస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోనూ నిషేధిత డ్రగ్స్ అమ్మినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్

### కేజ్రీవాల్‌పై హజారే సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: లిక్కర్ పాలసీ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతలందరూ అతడికి మద్దతుగా నిలవగా.. హజారే మాత్రం ఢిల్లీ సీఎంపై తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారని మండిపడ్డారు. తనతో కలిసి మద్యానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిరసనలు చేసిన అరవింద్ కేజ్రీవాల్ లాంటి వ్యక్తి.. ఈరోజు మద్యం పాలసీ రూపొందించినందుకు బాధపడుతున్నానని అన్నారు. లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్‌కు లేఖ రాశానని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. తన సొంత లాభం కోసం పాలసీలు చేశారు కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందని దుయ్యబట్టారు. ఆప్ మద్యం పాలసీని రూపొందించకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు సిగ్గుపడుతున్నా. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా నాతో ఉన్నపుడు నేను ఎల్లప్పుడూ దేశ సంక్షేమానికి ముందు ఉండాలని వారికి చెప్పాను. లిక్కర్ పాలసీని వదిలేయమని కేజ్రీవాల్‌కు చాలాసార్లు చెప్పారు. అయినా అతను వినలేదు. డబ్బులకు ఆశపడి పాలసీ రూపొందించారు. కేజ్రీవాల్ పరిస్థితి చూసి బాధగా అనిపించడం లేదు. ఇప్పుడు నేను అతనికి ఎటువంటి సలహా ఇవ్వను. అతను నా మాట వినలేదు. అయినా ఇప్పుడు ఏం చేయలేం. చట్టం తనపని తాను చేస్తుంది' అని అన్నా హజారే పేర్కొన్నారు. కాగా హజారే గతంలోనూ లిక్కర్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడిన సంగతి తెలిసిందే. 2022లో ఆయన కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో..' మీరు సీఎం బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి లేఖ రాస్తున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వ రూపొందిన మద్యం పాలసీ గురించి ఇటీవల వార్తల్లో చూసి నేను బాధపడ్డాను. మద్యం లాగే, అధికారం కూడా మత్తుగా ఉంటుంది. మీరు అధికారం మత్తులో ఉన్నారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అన్నా హజారే 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభించారు. దీని నుంచే ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు తన ఆశీస్సులు అందించి.. రాజకీయాల నుంచి దూరంగా ఉన్నారు హజారే. అయితే ఆ తర్వాత ఆప్ పార్టీపై హజారే పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. కానీ కేజ్రీవాల్ కానీ ఆయన పార్టీ నేతలను కానీ హజారే విమర్శలపై స్పందించలేదు. మరోవైపు అరెస్ట్ అయినప్పటికీ ఢిల్లీ సీఎంగా కొనసాగుతున్నారు కేజ్రీవాల్. తన ఈడీ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ కేజ్రీవాల్ ట్రయల్ కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. అబ్దుల్ కలాం రోడ్‌లోని ఈడీ ప్రధాన కార్యాలయంలో గురువారం రాత్రి బస చేశారు. నేడు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. పదిరోజుల కస్టడీ కోరనుంది.

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

### అనర్హత పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని నోటీసులు
### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే.. !

హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం ఎన్నికను రద్దు చేయాలని ప్రత్యర్థి విజయా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభ పెట్టారని, ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదు అయ్యాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేగాక ఆయన సతీమణి ఆస్తుల వివరాలు అఫిడవిట్‌లో పేర్కొనలేదని చెప్పారు. ఈ మేరకు ఈ పిటిషన్‌పై విచారణ జరగ్గా.. దీనిపై వివరణ ఇవ్వాలని దానం నాగేందర్‌కి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి పోటీ చేయగా.. 22,010 ఓట్ల మెజార్టీతో దానం విజయం సాధించారు. అయితే దానం నాగేందర్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టి అక్రమంగా గెలిచారని ఆయన ఎన్నికను రద్దు చేయాలని ఆమె హైకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. ఇక వారం రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ దానం నాగేందర్ కాంగ్రెస్ గూటికి చేరారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్‌లోనే చేరగానే.. ఆయన్ను సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆయనకు హైకోర్టు నోటీసులు జారీ చేయటం చర్చనీయాంశమైంది.



# పశువైద్య విశ్వవిద్యాలయంలో సుస్థిర పాడి పశువుల ఉత్పాదకత పై జాతీయ సదస్సు

బుద్వేల్, మార్చి22(ప్రభాత ఉదయం): పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, భారత జాతీయ ఉత్పాదక మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థ ఆడిటోరియంలో సుస్థిర పాడి పశువుల ఉత్పాదకత పెంపొందించడానికి సమగ్ర పోషణ యాజమాన్య పద్ధతులులి అనే జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి, పశుసంవర్ధక ముఖ్య కార్యదర్శి ఆధార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో రైతుల పాడి ఉత్పాదక, సుస్థిర పశువుత్పాదకత పెంచుపొందించడానికి సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించి నేల ఆరోగ్యము, పశువుల సంక్షేమము, అభివృద్ధికి తోడ్పడవచ్చునని తెలిపారు. ముఖ్యంగా పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు విశ్వవిద్యాలయ పరిశోధనలను రైతులకు చేరవేయాల్సిన ఆవశ్యత గురించి వివరించారు. సెంటర్ ఫర్ రూరల్ ఔట్ రిచ్ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ రంజన్ తన ప్రసంగంలో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశు పోషణ, వ్యవసాయ రంగాల్లో పరిశోధనలు విస్తృత పరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక పారిశ్రామికవేత్తగా మారడానికి కృషి చేయాలని తెలిపారు. జాతీయ ఉత్పాదక మండలి డైరెక్టర్ డాక్టర్ బి. హేమంత కుమార్ రావు పాల్గొని పశు ఉత్పాదకత పెంపొందించే అవశ్యకథ గురించి వివరించారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ మేనేజర్ వి. లోగ మూర్తి, తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకట శేషయ్య, డా. ఆర్ ఎం వీ ప్రసాద్ ప్రొఫెసర్ . డాక్టర్ టి..రఘునందన్, డాక్టర్ ఏం. జ్ఞాన ప్రకాష్ లు పాల్గొన్నారు. పశు వైద్య విస్తరణ విభాగం అధిపతి ప్రొఫెసర్ సీహెచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు .పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.



సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు



కారు ఢీ కొని మరణించిన ఎనిమిది మాసాల రుక్మిణి



ప్రమాదానికి కారణమైన కారు

# కారు ఢీకొని 8 నెలల పసిపాప మృతి

బుద్వేల్, మార్చి22(ప్రభాత ఉదయం): ఆజాగ్రత్తగా కారు నడిపిన ఓ వ్యక్తి 8 మాసాల పసిపాప మరణానికి కారకుడయ్యాడు. కారు ఢీకొని ఒక్కగానొక్క కుమార్తె మరణించడంతో ఆ బాలిక తల్లి దండ్రులు బోరున విలపిస్తున్నారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ అక్బర్ హిల్స్ సుల్తాన్ ప్యాలెస్ లో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి . పిల్లర్ నెంబర్ 208 సమీపంలో గల అక్బర్ హిల్స్ ప్రాంతంలో ఉన్న సుల్తాన్‌ప్యాలెస్‌లో నాగర్ కర్నూల్ నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చిన వసుంధర వాచ్మెన్ గా పనిచేస్తుంది. ఆమె భర్త శ్రీను మేస్త్రిగా పనిచేస్తాడు . వారికి 8 నెలల వయసు గల రుక్మిణి అనే బాలిక ఉంది . శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో రుక్మిణి పార్కింగ్ స్థలంలో వాకర్ లో ఆడుకుంటుంది. అపార్ట్మెంట్లో నివాసం ఉండే ఆయాజ్ అహ్మద్ తన కారు ను అజాగ్రత్తగా నడుపుతూ ఆడుకుంటున్న రుక్మిణి ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఆ బాలిక తలకు బలమైన గాయాలైనాయి . వెంటనే బాలికను తల్లిదండ్రులు హైదర్ గూడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆ బాలిక మరణించిందని వైద్యులు తెలిపారు. దీంతో బాలిక తల్లిదండ్రులు శ్రీను వసుంధర శోక సముద్రంలో మునిగిపోయారు. బతుకు దెరువు కోసం నగరానికి వస్తే తమ ఒక్కగానొక్క కుమార్తె కారు ప్రమాదంలో మరణించిందని వారు కన్నీళ్ల పర్యంతమయ్యారు. బాలిక తల్లి వసుంధర అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ ప్రమాదాన్ని కారణమైన ఆయాజ్ అహ్మద్ ను అరెస్ట్ చేశారు. కారు ను సీజ్ చేశారు.

# గ్రంథాలయంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## స్థానిక నాయకుల విజ్ఞప్తి.. అదనపు కలెక్టర్ పరిశీలన



కొత్తకోట, మార్చి22(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో శాఖ గ్రంథాలయంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గారు గ్రంథాలయమును పరిశీలించడం జరిగింది. రోజువారి పాఠకులకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ పరిశీలినకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దృష్టికి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తీసుకెళ్లడం జరిగింది. ఆధునాతన పుస్తకాలు, అద్భుతమైన పద ప్రయోగాలతో మనసుకు హత్తుకునేలా ఉండే పుస్తకాలు కావాలి అని స్టడీకుర్చీలు,ప్యాడ్ లు, ద్విచక్ర వాహనాలకు ఆపుటకు పార్కింగ్ సౌకర్యం కావాలి, లైట్లు,ఫాన్స్,కీటీకీలకు గ్లాస్ పిటింగ్ చేసి సౌండ్ పొల్యూషన్ రాకుండా కిటికీలకు గ్లాస్ ఫిట్టింగ్ అలాగే త్రాగునీటి వసతి ,మరియు మహిళలకు బాత్రూం సౌకర్యాలు లేవు, పాఠకులకు సౌకర్యాలు కల్పించి హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని గ్రంథాలయమునకు వచ్చిన అదనపు కలెక్టర్ ను కోరారు.

# జీమ్స్ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శంషాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం.) శంషాబాద్ మండల పరిధిలోని జీమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏ డి ఈ శ్రీనివాసులు, ఏఈ సురేష్ రెడ్డి తెలిపారు . 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జీన్స్ ఫీడర్. గండిగూడ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ తెలిపారు. ఈ ప్రాంతంలో కొత్తగా 132 కెవి విద్యుత్ లైన్ లో ఏర్పాటు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# యజమానుని మోసం చేసి నగదుతో ఉడాయించిన డ్రైవర్ అరెస్ట్

బుద్వేల్, మార్చి22(ప్రభాత ఉదయం) : యజమాని ని మోసం చేసి రూ. 18.8 లక్షలతో ఉడాయించిన కారు డ్రైవర్ ను శుక్రవారం అత్తాపూర్ పోలీసులు అనంతపూర్ లోని ఆయన నివాసంలో ఆరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుల నుంచి రూ. 15 .61 లక్షలను , రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి . ఇబ్రహీంబాగ్ ప్రాంతానికి చెందిన జొన్న వీరాంజనేయులు కు బహదూర్ పురా లో స్టీల్ వ్యాపారం ఉంది. ఆయన వద్ద అనంతపూర్ జిల్లాకు చెందిన గొర్ల శశి కుమార్ రెడ్డి (28 ) డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అత్తాపూర్ లో తనకు రావలసిన రూ. 18.8 లక్షలను తీసుకువచ్చి బ్యాంకులో డిపాజిట్ చేయాలని మార్చి5వ తేదీన వీరంజనేయులు తన డ్రైవర్ శశి కుమార్ రెడ్డికి చెప్పాడు. దీంతో మార్చి 5వ తేదీన అత్తాపూర్ కి వెళ్లిన డ్రైవర్ డబ్బులు తీసుకుని బ్యాంకులో డిపాజిట్ చేయకుండా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి డబ్బులతో పారి పోయాడు. మోసం జరిగిందని తెలుసుకున్న వీరాంజనేయులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు . కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి తన బృందంతో అనంతపూర్ కు వెళ్లి శశి కుమార్ రెడ్డిని అరెస్టు చేసి అతని నుంచి రూ. 15.51 లక్షలు , రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.



రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న నాయకులు

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

## శ్రీ కుసుమ హరనాథ్ బాబా మందిరం నిర్మాణానికి భూమి పూజ.. జ్ఞానేశ్వర్ ముదిరాజ్,కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్,మార్చి22(ప్రభాత ఉదయం) దైవచింతనతో మానసిక ప్రశాంతతతో పాటు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బస్తీలో నిర్మిస్తున్న శ్రీ రాధాకృష్ణ శ్రీ సీతారామ సమేత శ్రీ కుసుమ హరనాథ్ బాబా మందిరం నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్ తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు.ఉరుకుల పరుగుల జీవనంలో దైవ చింతన చాలా వరకు ప్రశాంతత కలిగిస్తుందని చెప్పారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.నానాటికి అడుగంటుతున్న హిందూ ధర్మాన్ని పరిరక్షించాలంటే దేవాలయాల పరిరక్షణ ముఖ్యమన్నారు.భక్తులందరూ కలిసి సమిష్టిగా బాబా మందిరం నిర్మించడం అభినందనీయమన్నారు.గ్రామాల్లో స్నేహపూర్వకమైన వాతావరణ ఏర్పడాలంటే అది ఒక్క దైవ కార్యక్రమాలతోనే సాధ్యపడుతుందన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ... ఊరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మనుషులు ఆ దిశగా దృష్టిసారించాలని సూచించారు.మానవ సేవే మాధవ సేవ అనే నానుడి మరువరాదని పేర్కొన్నారు.భగవంతుడు మానవాళికి ప్రకృతి రూపంలో ప్రతి ఒక్కటి ప్రసాదించాడని వివరించారు.ప్రకృతిని ఆరాధించిన దేవున్ని ఆరాధించినట్లేనని చెప్పారు.నేడు కంప్యూటర్ యుగంలో మనషులు అన్ని మరచిపోతున్నారని కనీసం దైవ చింతన కోసం సయమం కేటాయించలేక పోతున్నారని,ఆ ధోరణి మారాలని కోరారు.ఎన్ని ఒత్తిళ్లు ఉన్న ఆధ్యాత్మిక చింతనతోనే ఉపశమనం లభిస్తుందనే విషయాన్ని మరువరాదని తెలిపారు.పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి,మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్,కోరని శ్యామ్,నజీర్, కోరని నరేందర్,కుమార్,శ్రీనివాస్ గౌడ్,పెండ్యాల శ్రీధర్,అమర్నాథ్,స్వర్ణత గౌడ్,అంజయ్యగౌడ్,శ్రీ రాధాకృష్ణ శ్రీ సీతారామ సమేత శ్రీ కుసుమ హరనాథ్ బాబా మందిర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీటును గెలించుకుని ముఖ్యమంత్రికి బహుమతిగా ఇద్దాం

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి,మార్చి22 (ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అలాంటి మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు., మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం బోయిన్ పల్లిలోని జయలక్ష్మి గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశంలో హాజరైన పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలంటే అభివృద్ధి కుంటు పడకుండా ఉండాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నెల రోజులోనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 159 ఎకరాల కంటోన్మెంట్ భూమిని రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునేలా ఒప్పించడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. హైదరాబాద్ నగరం నాలుగు వైపులా విస్తరించాల్సి ఉందని అందుకోసం మల్కాజ్గిరి వైపు ఐటీ కంపెనీలతో పాటు మల్టిలెవెల్ ఫ్లై ఓవర్లు, మెట్రో రైలు రావలసిన అవసరం ఉందన్నారు. దాదాపు 38 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజి గిరి పార్లమెంటు సీటు గెలవాలంటే కార్యకర్తలందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజ్ గిరి అన్నారు అలాగే పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరిని గుర్తించి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా తగిన గుర్తింపు నివ్వాలని రాష్ట్ర నాయకత్వానికి బండిరమేష్ సూచించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి,మార్చి22 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ డ్రైనేజ్ సమస్య గురించి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో జరగాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజులలో అభివృద్ధి జరగడంతో ప్రజలలో వ్యక్తం చేస్తున్నారని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ప్రగతి నగర్ లో జగదీశ్వర్ గౌడ్ ఆదేశాలతో ప్రగతి నగర్ లోని రోడ్లు, డ్రైనేజీ మరియు బోర్వెల్ పనులను గత మూడు సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి ప్రస్తుతం ఇప్పుడు జరగడం సంతోషంగా ఉందన, ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియుప్రగతి నగర్ ప్రజలు తరఫున కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ కు జీవిఆర్ ను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మ కార్యక్రమంలో మాచర్ల విష్ణు, శ్రీరాములు, వెంకటేష్, శంకర్ రావు, రాజు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, నాగేందర్, వాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి



## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి,మార్చి22 (ప్రభాత ఉదయం) మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్ పార్క్ జయలక్ష్మి గార్డెన్స్ లో శనివారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా నిర్వహించాచారు. ఈ సమావేశంలో పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు మైనంపల్లి హన్మంత రావు, బండి రమేష్, తోటకూర వజ్రేష్ యాదవ్, కొలన్ హన్మంత రెడ్డి, పరమేశ్వర రెడ్డి, వెన్నెల, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నాయకులతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సోదరులు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేయాల్సిన భాద్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరం కష్టపడి ప్రజల కోసం పని చేసే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

# గృహ యజమాని ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి

## రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్

**జలమండలిలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు**

**నేటి నుంచి 28 వరకు అవగాహన కార్యక్రమాలు**

**నగరంలో తాగునీటికి కొరత లేదు: ఎండీ సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి22(ప్రభాత ఉదయం) నగరంలోని ప్రతి ఇంటి యజమాని తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు శాతం ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ సూచించారు. శుక్రవారం జలమండలిలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాయంలో జరిగిన ఈ కార్యక్రమానికి.. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. " రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ " సర్వే యాప్, నేటి నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాల్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలో ఇంకుడు గుంతలపై సర్వే చేపట్టాలన్నారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వీటి తనిఖీ కోసం నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. వీరంతా ఎప్పటికప్పుడు తనిఖీను పర్యవేక్షించాలని సూచించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో నీరు ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎలాంటి నీటి







కొరత లేదని పునరుద్ఘాటించారు. గతంలో సరఫరా చేసిన దాని కంటే.. ప్రస్తుతం అదనంగా 7 ఎంజీడీల నీరు అందిస్తున్నామని వెల్లడించారు. అవసరమైతే మరో 10 ఎంజీడీల నీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.రాబోయే రెండేళ్ల వరకు తాగునీటి ఎద్దడి లేకుండా నగరానికి సరిపడా నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నగరంలో నేటి నుంచి 28 వరకు.. నీటి నీటి విలువ పౌరులకు తెలిపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యమవుతున్నట్లు వివరించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ మాట్లాడుతూ.. నీరు అనేది పరిమితమైన వనరు అన్నారు. అలాంటి ముఖ్యమైన వనరును అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, వాడకంలో అప్రమత్తంగా ఉండకపోతే.. నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. భవిష్యత్తులో నీటిని సంరక్షించకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, ఆస్కి అధ్యాపకురాలు స్నేహలత, సీజీఎంలు, జీఎంలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్మీ తండాలో పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

## వృధా అవుతున్న విద్యుత్ శక్తి



శంషాబాద్. మార్చ్ 22 (ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం లక్ష్మీ తండాలో వీధి దీపాలు 24 గంటలు వెలుగుతుండడంతో విద్యుత్ శక్తి వృధా అవుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీ తండాలో దాదాపు పది చోట్ల వీధిదీపాలను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ అధికారులు పాలకవర్గం వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వీధిదీపాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆన్ ఆఫ్ స్విచ్లు. ఎంసీబీలో లేకపోవడంతో రాత్రిపూట వెలగాల్సిన వీధిదీపాలు 24 గంటల పాటు నిరాటంకంగా వెలుగుతుండడం తో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 24 గంటల పాటు వీధి దీపాలు వెలగడం వలన ఎంతో విద్యుత్ శక్తి వృధా అవుతున్నదని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. దీనివల్ల తమకు వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం లేనప్పటికీ అటు గ్రామపంచాయతీ గాని విద్యుత్ శాఖ కానీ నష్టం వాటిల్లుతుందని తిరిగే ఆ విద్యుత్ ద్వారా గ్రామస్తులపైనే పడుతుందని వారు తెలిపారు. సోమదిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని ఎం సి బి లు ఏర్పాటు చేసి అవసరం ఉన్న సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు. వెంటనే చర్యలు తీసుకుంటాం గ్రామ కార్యదర్శి రవి. లక్ష్మీ తండాలో గత కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు వెలుగుతున్న విషయం రెండు రోజుల క్రితమే తన దృష్టికి వచ్చిందని గ్రామ కార్యదర్శి రవి తెలిపారు. అక్కడ ఎంసీబీలో బిగించాల్సి ఉన్నందున వాటిని తెప్పించామని ఎలక్ట్రిషన్ అందుబాటులో లేకపోవడంతో కాస్త ఆలస్యం అవుతుందని తెలిపారు. వెంటనే ఎలక్ట్రిషన్ను పిలిపించి వాటన్నిటిని చెక్క దిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

# ఈత సరదా విషాదం కాకూడదు

**తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి.**

**ఈత వచ్చిన కుటుంభ సభ్యుల సంరక్షణ లోనే చిన్నారులు బావులు, చెరువులు, కాలువలు, కుంటల దగ్గరకు వెళ్లాలి**

**స్కూల్ కు వెళ్ళిన పిల్లలు సాయంత్రము వరకు ఇంటికి రాక పోతే వెంటనే డయల్ -100 కు సమచారం అందించండి**

**జిల్లా ఎస్పీ రితిరాజ్**

గద్వాల,మార్చి22(ప్రభాత ఉదయం)వేసవికాలం సందర్భంగా ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో ఎంతో మంది చిన్నారులు,



యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణలు కోల్పోయో ప్రమాదం ఉందనీ కావున పాఠశాల నుండి వచ్చిన తమ పిల్లల పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. పాఠశాల సమయం పూర్తి అయ్యాక పిల్లలు ఇంటికి వచ్చారా లేదా ఎక్కడికైనా స్నేహితులతో కలిసి వెళ్ళారా అనే విషయాలు తల్లి దండ్రులు గనించాలని, రోజువారీగా వచ్చే సమయానికి వారు రాకపోతే ఎక్కడికి వెళ్లారు అనే విషయాలు తెలుసుకోవాలని ఆచూకీ తెలియకపోతే వెంటనే పోలీస్ డయల్ - 100 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత ను నేర్చుకునే చిన్నారులు, యువతి యువకులు ఈత వచ్చిన వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య%శీ%గా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, మహిళలు బట్టలు ఉతికే%శీ%దికు చెరువుల దగ్గరకు కుడా ఈత వచ్చిన కుటుంబ సభ్యుల వెంట మాత్రమే వెళ్ళాలని అన్నారు. చిన్న పిల్లలు స్కూల్స్ సమయం పూర్తి అయ్యక వారి కదలికల పై తల్లిదండ్రులు నిఘా పెట్టాల్సిన అవసరము ఉందని అన్నారు. ఎండాకాలం లో ఈతకు వెళ్ళేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా గ్రామాలలో కళా బృందం ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

## పట్టణ అనుబంధ అధ్యక్షులకు సన్మానం

కొత్తకోట,మార్చి22(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపు కోసం పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కొత్తకోట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతులపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధాలైన బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జె కె రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఎజాజ్ లను పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వారిని సన్మానం చేశారు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయోజ్ ఈ సన్మానంలో పాల్గొని మాట్లాడుతూ... కొత్తకోట పట్టణంలో రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేస్తూ ముందుకు వెళ్తూ పాలమూరు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం అని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,పట్టణ మాజీ సర్పంచి ధన్వాడ బాలస్వామి, మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ జేఎం మిషేక్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎం ఏ లతీఫ్, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, జెసిపి రాములు సాగర్, ముంత సాయిలు యాదవ్, సంద వెంకటేష్ ముదిరాజ్,ఎన్ ప్రవీణ్ కుమార్, జె నవీన్ కుమార్, అంజన్న యాదవ్, ఎండి తయుబ్, ఎండి నయుమ్, జె సీయోమౌన్, జె కృష్ణయ్య, మేస్త్రి బాబు, కదిరె మహేష్ యాదవ్, కుమ్మరి నాగులు, జే జాన్, బాల్ రెడ్డి, ఎండి రషీద్,ఎండి ఖలీల్, ఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




నూతన పిఎసిఎస్ చైర్మన్ స్థానిక నాయకులు


# హైదర్ షాకోట్ పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్

బండ్లగూడ, మార్చి22(ప్రభాత ఉదయం) హైదర్ షా కోట్ పిఎస్సిఎస్ చైర్మన్ గా రామదాసు ముదిరాజ్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా సహకార మార్కెటింగ్ సర్వ సభ్య సమావేశం రాజేంద్రనగర్ లోని ఐసీఎంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.. సహకార సంఘం డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే, మాజీ డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ గా మూడు సంవత్సరాలు మంచిగా పని చేసినందుకే ప్రజలు, రైతులు, పాలకవర్గ సభ్యులు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. మీ అందరికీ నేను రుణపడి ఉంటాను. జిల్లాస్థాయిలో మంచిగా అనుకూలమైన స్థలంలో డీఎస్ఎంఎస్, డీసీసీబీ భవనం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్మాణం చేపట్టేందుకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ కృష్ణ రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, సతీష్ ,మధుకర్ రెడ్డి మల్లారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి హైదర్ షాకోట్ పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఆది జగద్గురువులు శ్రీశ్రీశ్రీ రేణుకా చార్యుల జయంతోత్సవం

కొత్తకోట, మార్చి22(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో శనివారం వీరశైవ మత స్థాపకులు ఆది జగద్గురువులు శ్రీశ్రీశ్రీ రేణుకా చార్యుల జయంతి సందర్భంగా శ్రీ రేణుకా చార్యుల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ మత స్థాపనకు లింగం నుండి శ్రీ రేణుకా చార్యులు ఉద్భవించి శివభక్తిని ప్రచారం జరిపారని అంతటి మహిమాన్వితమైన రేణుకా చార్యుల జయంతి వేడుకలు ప్రతి వీరశైవుడు విధిగా పాల్గొనాలని ఆలయ గౌరవాధ్యక్షులు బెలుగొంది మఠం మల్లిఖార్జున స్వామి ఈ సందర్భంగా తెలియచేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్, ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్, ఆలయ కోశాధికారి రుమాళ్ విశ్వనాథ్, ఆలయ నిర్వాహకులు రుమాళ్ళ జగదీష్, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి అనిల్ స్వామి గార్లు పాల్గొన్నారు.



# పట్నం సునీతా మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెల్పించుకుంటాం

## కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చి 22 (ప్రభాత ఉదయం) మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి పట్నం సునీతామహేందర్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడం హర్షించడం అభినంణీయమని యుగంధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షన శనివారం జరిగిన పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ విధంగా అయితే కష్టపడ్డారో, ఇప్పుడు కూడా అదేవిధంగా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని లక్ష ఓట్లతో మెజార్టీతో గెల్పించుకుంటాననీ తమ ధీమాను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్ ముదిరాజ్,ఆకుల నరేందర్ వైస్ చైర్మన్,మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేశ్వరమ్మ భీంరెడ్డి

చిన్న చింతకుంట, మార్చి22(ప్రభాత ఉదయం) చిన్న చింతకుంట మండలంలోని చిన్న కడుమూరు కు చెందిన మరెడ్డి గీత, శ్రీనివాస్ రెడ్డి దంపతుల కూతురు సాహితీ రెడ్డి వివాహం సీసీ కుంట ఏం ఎస్ గార్డెన్ లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు వనపర్తి రోడ్డు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూలమల్ల రాజే శ్వరమ్మ భీమ్ రెడ్డి, కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.